# "పంజరం"

—ఎ. అరుణాదేవి

చాలా ఏళ్ళ తర్వాత లలిత దగ్గరికి వెళ్ళాలనిపించింది. వెంటనే బెజవాడ బయలు దేరాను. లలిత నా స్నేహితురాలు. చదువు పూర్తయి, వివాహానంతరం భర్తల ఉద్యోగరీత్యా దూరంగానే విడిపోయాం. మా వారు నాగ్‌పూర్‌లో అసిస్టెంట్ ఇంజనీర్. మాకు ఇద్దరబ్బాయిలు పెద్దవాడు మధు బి ఏలో, చిన్నవాడు రవి పిఫ్త్‌లోనూ ఉన్నారు లలితకు కూడ ఇద్దరబ్బాయిలు, ఒక అమ్మాయి లలిత పెద్ద కొడుకు రఘు మా మధు ఒకే వయస్సు వాళ్ళు రఘును చాల చిన్నగా ఉన్నప్పుడు చూచిందే. ఆ తర్వాత లలిత నేను ఒకరి నొకరు కలవ లేదు. మా ఇద్దరిమధ్య ఉత్తరాలు తరచుగా నడిచేవి నేను మూడు లెటర్స్ వ్రాస్తే ఒక్క లెటర్‌కు మాత్రమే రిప్లయి ఇచ్చేది అదీ చాల ఆలస్యంగా, లలిత చాల బద్ధకస్తురాలు. అసోమరితనాన్ని కప్పిపుచ్చి అందమైన కారణంగా ఇలా వ్రాసేది.

ఉత్తరాలు వ్రాసినంత మాత్రానే స్నేహం పటిష్ఠ మనుకోకు. అది హృదయంలో పటిష్ఠంగా ఉంటే అంతకు మించినది లేదు. లలిత వ్రాసే ఒకటి, అర ఉత్తరాలలో అప్పుడప్పుడు కవిత్వం కూడ దొర్లేది. లలిత ఒక చిన్న పాటి రచయిత్రి. చదివే రోజులలో కొన్ని కొన్ని పత్రికలలో కథలు వ్రాసింది. ఆ కథల్లో ఎక్కువగా తల్లిదండ్రులు పిల్లలినెలా క్రమశిక్షణలో పెంచవల్సిందీ, శిక్షణ తప్పిన పిల్లల వల్ల కలిగే అనర్థాలు, ఇంకా నేటి దేశ ఆర్థిక పరిస్థితిని బట్టి ప్రతి గృహిణి సంసారం ఎలా పొదుపుగా గడపవల్సినదే........ ఈ విషయాలే ప్రధానంగా తీసుకొని వ్రాసేది.

నీకు ఈ థీమ్స్ తప్ప మరొకటి దొరకవా ఏమిటి? అస్తమానం క్రమశిక్షణ, పొదుపు, రేపు నీ పెళ్ళవు అవే ఆచరించవు గదా అంటే

తప్పక వ్రాతలోనే కాదు చేతలో కూడ కాని నీ లాగ మాత్రం కాదు చెప్తున్న దాని కళ్ళలో గర్వం తొంగి చూసేది

ఇదిగో పొదుపుగా సంసారమైతే చేయి, కాని పిల్లలు కలిగాక వాళ్ళను నీ కథల్లో పిల్లలకు మల్లే క్రమశిక్షణలో పెంచావంటేమాత్ర, అభివృద్ధికి వచ్చే మాట దేవుడెరుగు కానీ, పాపం అన్యాయంగా నీ శిక్షణకి మాత్రం ఆహుతి అయిపోతారు. అంటే లలిత ముఖం ఎర్రగా అయ్యేది కోపంతో

చాల్లేవోయ్ నీకసలు క్రమశిక్షణ అనే పదానికి అర్థం తెలిస్తేగా మీ ఇంట్లో ఎవరి శిక్షణా సరిగా లేనందుకే గదా విశ్వం ఎలా తయారయ్యాడో వాడికేమయినా కాస్త సభ్యత సంస్కారం నేర్పించారా? నా ముఖ భావాలు గమనిస్తూ, నాపై దెబ్బ కొట్టినట్లు చూచి తృప్తిగా ఫీలయ్యేది లలిత.

విశ్వం నా తమ్ముడు సహజంగానే దుడుకు స్వభావం కలవాడు అల్లరి చేస్తున్నప్పుడు వాడిని మంచిమాటలతో లొంగ దీసుకోవడమెంత సులభమో, భయ పెట్టి శిక్షణలో పెట్టటం అంతకష్టం కూడ కాని లలిత కి సంగతి తెలిసి కూడ........ ప్ప లలిత ఉద్దేశ్యంలోని క్రమశిక్షణరే వేరు. పిల్లలు శిక్షణ అనే గిరి దాటి ఈవలకు రాకూడదనే అభిప్రాయం లలితది అందుకు భిన్నవి నా అభిప్రాయం. ఈ సారెందుకో నాకు లలితతో ఈ విషయాన్ని గురించి పెద్దగా వాదించా లనిపించ లేదు రోడ్డుపై ఛెంగున గెంతుతూ, ఆడుతున్న పిల్లలపై నా దృష్టి పడింది అలా ఎన్నో క్షణాలు వాళ్ళవైపే చూస్తూండి పోయాను. ఈ పసితనంలో స్వేచ్ఛగా పాడే పిల్లలను ఈ శిక్షణ అనే వలయంలో బంధించటల ఎంత మూర్ఖత్వం పసిపిల్లల మనసులు మొగ్గల వంటివి సహజంగా వికసించి సౌరభం వెదజల్లాలి అందాకా ఓపిక పట్టటం పెద్దల కర్తవ్యం అలా కాక తొందరపడి పిల్లలను కేవలని శిక్షణ ద్వారానే అభివృద్ధిలోకి రావాలనే అత్యాశతో ప్రయత్నిస్తే అసలుకే మోసం రావచ్చునేమో.

నాఅభిప్రాయాన్ని లలితతో చెప్పేటందుకు నే ప్రయత్నించ లేదు. కారణం లలిత వినే వ్యక్తి కూడ కాదు. తాను చెప్పినదే అనే తత్వం కూడ కలది ఇవి కాక లలితలో రెండు లోపాలు, లోభిత్వం, అతి ఆవేశం.

చూడు లలితా నీ ఆవేశాన్ని రచనలో చూపావంటే త్వరలోనే గొప్ప

[తరువాయి 17వ పుటలో]

# "పంజరం"

[రవ పుట నుండి]

రచయిత్రివి, కాగలవు సుమా. కాని జీవితంలో ఈ నీ ఆవేశం ఇలానే ఉంటే మనసులు విరిగి మమతలు దూరం కావటానికి ఆస్కారం కావచ్చు. కనుక ఆవేశాన్ని అదుపులో పెట్టుకో. అంటూ లోపాన్ని సున్నితంగా తెలియ జెప్పేదాన్ని చాలసార్లు చిన్ననాట కూడ లలిత పైన ఉదారంగా ఖర్చు చేయాలంటే గజగజలాడేది అత్యవసర పనిపైనే తప్ప ఖర్చు పెట్టేది కాదు. సినిమాలకని స్కూలులో తినుబండారలకని ఇంట్లో ఇచ్చిన డబ్బులన్ని చాల జాగ్రత్తగా సేవింగ్ చేసేది నేను తేలికగా ఖర్చు పెట్టేదాన్ని లలితతో నన్ను పోలుస్తూ మా ఇంట్లో దండించిన రోజులుకూడా, నాకుబాగగుర్తు దాని ఆస్వభావం నాకొక్కసారి అసహ్యం కోపం కూడా కల్గించేది. కాని మళ్ళీ లలితలోని, ఏ ఆకర్షణ శక్తో నన్ను దానిలోపాలను మర్చిపోయేలా చేసేవి. డబ్బుదగ్గర లలిత నాతోకూడా చాల ఖచ్చితంగా ప్రవర్తించటం ధబాగా ఉండేది.

డబ్బు దగ్గర నాతో కూడ అంత స్ట్రిక్ట్‌గా ఉండాలనేముంది లలితా స్నేహితులమైన తర్వాత వీలును బట్టి ఒకరనొకరికి ఖర్చు పెట్టుకున్నంతలో మునిగి పోయేదేముందని? ఇక అసలు మన స్నేహానికర్థం, ఆత్మీయత ఏముంటుందని అంటే జవాబు చెప్పక నవ్వి ఊరుకునేది,

మా అభిప్రాయాలు ఉత్తర దక్షిణ ధృవాలయినా స్నేహం మాత్రం చీలి పోలేదు ఇద్దరిదీ బి. ఎ. పూర్తయింది లలిత క్లాసులో నేను అర్ధనరిగా పాస్యయ్యాము,

నా వివాహం జరిగిన ఆరునెలలకే, లలిత వివాహం జరిగింది. రేపే లలిత భర్తతో కలసి బెజవాడ వెళ్ళాలి. లలితతో ఎన్నెన్నో మాట్లాడాలని నా మనసు ఉరకలు వేస్తోంది. ఇద్దరం మా తోట వయిపు ఆఖరి సారిగా కలిసి వెళ్ళాం ఎన్నెన్నో విషయాలు మనసు తీరా ముచ్చటించుకున్నాం. చిన్నప్పటి రోజులు తల్చుకొని నవ్వుకున్నాం మళ్ళీ ఆ రోజులు జీవితంలో రావని అనేక మధుర స్మృతులుగా తల్చుకున్నాం, ఒకే వూరిలో పుట్టి పెరిగిన ప్రక్క ఇళ్ళ వాళ్ళం, కలిసి మెలసి చెట్టపట్టా లేసుకు తిరిగాం మాలో తగవులు వచ్చినా అవి వచ్చినంత సేపు కూడ ఉండేవి కావు అలావున్న మా స్నేహ జలధికి వివాహం అనే ఆనకట్ట పడింది.

అస్తమిస్తున్న సూర్య బింబాన్ని చూస్తూ మెల్లగా పలికాను

లలితా మన స్నేహం అరుదు, విచిత్రం కూడ ఎందుకో తెలుసా సాధారణంగా స్నేహం కావటమనేది ఇద్దరి భావాలు పాలు, నీళ్ళ లాగ కలవటంతో ఏర్పడుతుంది. కాని అందుకు వ్యతిరేకం మన స్నేహం మన ఇద్దరి భావాలు కలవని రైలు పట్టాలే అయినా ఏ ఆకర్షణ శక్తో కేంద్రితమై స్నేహ మనే రైలు నిరాటంకంగా పయనిస్తూ వచ్చింది అంటూ లలిత వైపే తదేకంగా చూచాను. లలిత వదనంలో ఏభావం వ్యక్తం కాలేదు ప్రశాంతమైన ఆ వదనం చూస్తుంటే దాని ఆవేశం గుర్తొచ్చి ది నాకు

నేను చెప్పే ఈ రెండు మాటలు బాగా విను లలితా ఆవేశం ధనకాంక్ష ఈ రెండు మనిషిలోని మానవత్వాన్ని దూరం చేసే మహా మాయవులు వీటిని నిర్మూలించటానికి ప్రయత్నం చేయక పోతే, జీవిత సుధలోని అమృతాన్ని విషమయం చేయగలవు లోభత్వం కూడ మంచిది కాదు. లోభత్వమే ధనపిపాసినిగా కూడ మార్చివేయవచ్చు ఏమంటావ్?

నీ హితబోధ అనవసరం అంటూ స్వరున లేవబోతున్న లలిత చేయిపట్టుకని ఆపాను.

అదిగో ఆ కోపమే నీకు శత్రువు. నవ్వుతూ అన్నాను

మనం మళ్ళీ ఈలోగా కలుసుకోవడం వీలవదేమో

మా వారిని నాగపూర్ మార్చారుట లలితా మాట మార్చి బాధను వ్యక్త పరుస్తూ అన్నాను,

అలాగా పొడిగా అంటున్న లలిత వైపు నివ్వెర పోయి చూచాను. ఇలా ఇద్దరం చీలి పోతుంటే తనకి బాధ లేదా? అయితే నాకేనా, కనీసం నా తృప్తి కోసరమయినా తాను ఊరడింపుగా, మాట్లాడవచ్చునే వ్ప ఏమిటో లలిత విచిత్రవ్యక్తి [సశేషం]

# ప్రకటన

మహారాజశ్రీ నందికొట్కూరు
డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టువారి
సముఖానా

E. P. No 44/71

S. C. No 19/66

కాటుక కండ్ల హనుమంతు

అర్జిదారు (డిక్రీహోల్డరు).

మాలనాగమ్మ వగైరాలు

రెస్పాండెంటు జడ్జిమెంటు డెటారు.

అర్జి షెడ్యూలు ధాఖలా ఆస్తి పై కోర్టువారి యెదుట 18-6-73 వ తారీఖున వేలము వేయుదురు. వలయువారు వేలములో పాల్గొనవచ్చును.

డి. రఘుస్వామిరెడ్డి
అడ్వొకేటు.